క్లుప్తంగా

నేడు లంకెలకూరపాడులో గడప గడపకు మన ప్రభుత్వం

ముప్పాళ్ల: మండలంలోని లంకెలకూరపాడు గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఈనెల 19వ తేదీన జరుగుతుందని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నక్కా శ్రీనివాసరావు సోమవారం తెలిపారు. ఉదయం 7గంటలకు జరిగే ఈ కార్యక్రమంలో రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు పాల్గొంటారని, ఆయా శాఖల మండల స్థాయి అధికారులు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

జెడ్పీ స్థలంలో వాణిజ్య సముదాయం నిర్మించండి

సత్తెనపల్లి: పట్టణంలోని గుంటూరు రోడ్‌లో గల జిల్లా పరిషత్ స్థలంలో వాణిజ్య సముదాయం నిర్మించాలని 11వ వార్డు కౌన్సిలర్ జి.సతీష్‌కుమార్ కోరారు. సోమవారం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కత్తెర హెన్రీ క్రిస్టినాను కలిసి వినతిపత్రం అందించారు. పట్టణంలోని 11వ వార్డు పరిధిలో సర్వే నెంబర్.12లో జిల్లా పరిషత్‌కు చెందిన రెండు ఎకరాల స్థలం ఉందని, దానిలో కొంత భాగంలో పంచాయతీరాజ్ గెస్ట్‌హౌస్ నిర్మించి ప్రారంభోత్సవం చేయలేదన్నారు. మిగిలిన స్థలం ఆక్రమణలకు గురవుతోందని అలా కాకుండా వాణిజ్య సముదాయం నిర్మించి పేదలకు ఉపాధి కల్పించాలని కోరారు. గెస్ట్‌హౌస్‌ను ప్రభుత్వ కార్యాలయాల అవసరాలకు వినియోగించేలా చూడాలని కోరారు.

న్యాయవాదులు విధులు బహిష్కరణ

సత్తెనపల్లి: ప్రజల ఆస్తులకు భద్రతలేని భూహక్కుల చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మారురి లింగారెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని నాలుగు న్యాయస్థానాల్లో విధులను న్యాయవాదులు సోమవారం బహిష్కరించారు. తాలూకా న్యాయస్థానాల భవనం ముందు న్యాయవాదులు నినాదాలు చేస్తూ నిరసన చేపట్టారు. కార్యక్రమంలో న్యాయవాదులు పి.వి.నరసింహశాస్త్రి, దేవినేని దస్తగిరిరావు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యునిగా బుల్లిబాబు



సత్తెనపల్లి: ఎస్సీ, ఎస్టీ, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సత్తెనపల్లి డివిజన్ సభ్యునిగా హెల్ప్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కంచర్ల బుల్లిబాబు నియమితులయ్యారు. ఈ సందర్భంగా సోమవారం బుల్లిబాబు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న దాడులు, అత్యాచారాల నివారణకు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు అందరికీ చేరేలా యత్నిస్తానన్నారు. పేదలకు అందాల్సిన చట్టాలను, పోలీసు ఇతర ప్రభుత్వ శాఖల ద్వారా అందించేందుకు కృషి చేస్తానన్నారు.

కుందురువారిపాలెంలో ఫ్యామిలీ డాక్టర్

కుందురువారిపాలెం(ముప్పాళ్ల): మండలంలోని కుందురువారిపాలెం గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం సోమవారం జరిగింది. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యులు జయకృష్ణ పాల్గొని 87 మందికి వైద్యసేవలందించారు. 64 మందికి సాధారణ వైద్యపరీక్షలు, ఏడుగురికి బీపీ పరీక్షలు, 8 మందికి షుగర్ పరీక్షలు, గర్భిణులకు, బాలింతలకు అవసరమైన వ్యాక్సిన్‌లు అందించారు. మధ్యాహ్నం నుంచి అనారోగ్యంతో బాధపడుతూ మంచానికే పరిమితమైన వారి వద్దకు వెళ్లి అవసరమైన వైద్యసేవలందించారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ బి.అంజలి, డీఈఓ కె.రవితేజ, ఏఎన్‌ఎంలు శోభారాణి, ఆదిలక్ష్మి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

వైభవంగా దేవతామూర్తుల విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం



పెదకూరపాడు: పెదకూరపాడు మండలం బుచ్చయపాలెం గ్రామంలో వైభవంగా పోలేరమ్మ అమ్మవారు, మహాలక్ష్మి, పోతురాజు దేవతల విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్ధప్రసాద్ యోగేశ్వర గురుస్వామి ఆధ్వర్యంలో ప్రతిష్ఠా మహోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. పోలేరమ్మ, మహాలక్ష్మి భక్తబృందం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

తెలుగు రాష్ట్రాల స్థాయి వాలీబాల్ పోటీలు

దుర్గి: క్రిస్మస్ పండుగ సందర్భంగా మండల కేంద్రం దుర్గిలో తెలుగు రాష్ట్రాల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు సోమవారం తెలిపారు. ఈ నెల 21, 22, 23 తేదీలలో లూథరన్ చర్చి గ్రౌండ్‌లో పోటీలు కొనసాగుతాయని వివరించారు. మొత్తం ఐదు బహుమతులుంటాయని మొదటి బహుమతిగా రూ.20,116, రెండవ బహుమతి రూ.15,116, మూడవ బహుమతి రూ.10,116, నాలుగవ బహుమతి రూ.7,116, ఐదవది రూ.5,116 అందజేస్తామని తెలిపారు. ఆసక్తి కలిగిన క్రీడాకారులు 20వ తేదీలోపు పేర్ల నమోదుకు 9391104970, 6303388136లను సంప్రదించాలన్నారు.

రక్తదానం.. ప్రాణదానం

- క్షతగాత్రుల జీవితాల్లో వెలుగులు నింపుతున్న రక్తదానం
- ఈ నెల 21న సీఎం వైఎస్ జగన్ జన్మదినం సందర్భంగా మెగా రక్తదాన శిబిరం
- వైఎస్సార్‌సీపీ, రెడ్‌క్రాస్‌ల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహణకు కసరత్తు



రక్తదాన శిబిరంపై సమీక్షిస్తున్న మంత్రి అంబటి రాంబాబు

సత్తెనపల్లి : అమ్మ జన్మనిస్తుంది.. రక్తదానం పునర్జన్మనిస్తుంది. క్షతగాత్రుల జీవితాల్లో రక్తదానం వెలుగులు నింపుతోంది. అత్యవసర చికిత్సలు, క్లిష్టమైన ప్రసవాల సమయంలో రక్తం ఎంతో అవసరమవుతోంది. సకాలంలో రక్తం అందక ఎంతో మంది చనిపోతున్నారు. దేశంలో ప్రతి రెండు సెకన్లకు ఒకరికి రక్తం అవసరమవుతోంది. సరైన అవగాహన లేనందున రక్తదానం చేసేవారి సంఖ్య పూర్తిగా తగ్గిపోయింది. రక్తదాతలు ముందుకు వస్తే ఎన్నో ప్రాణాలను కాపాడవచ్చు. మనిషి దినచర్య సక్రమంగా జరగాలంటే రక్త ప్రసరణ ఎంతో అవసరం. ఇది గుర్తించిన రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు ఈ నెల 21వ తేదీన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదినోత్సవం పురస్కరించుకొని మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించబోతున్నారు. వరుసగా గత నాలుగేళ్లుగా నిర్వహిస్తున్నారు. రెడ్‌క్రాస్, వైఎస్సార్‌సీపీ సంయుక్త ఆధ్వర్యంలో రక్త దాతలను ప్రోత్సహిస్తున్నారు.

రక్తదానం హానికరం కాదు..

రక్తదానంతో జీవితంలో ఇబ్బందులు వస్తాయని చాలామంది భయపడతారు. వాస్తవానికి రక్తం ఇవ్వడం వల్ల సదరు వ్యక్తికి ఎలాంటి అనారోగ్య సమస్యలు తలెత్తవు. రక్తదానం చేసిన తరువాత ఆరు నుంచి పన్నెండు వారాలలోపు వ్యక్తికి పూర్తి స్థాయిలో కొత్త రక్తం తయారవుతుంది. ఎలాంటి రక్తహీనత సమస్యలు తలెత్తవు. ఒక యూనిట్ రక్తదానం ముగ్గురి ప్రాణాలను కాపాడుతుంది.

ఎవరు రక్తదానం చేయొచ్చు..

18 నుంచి 60 ఏళ్లలోపు వయస్సు, వ్యక్తి సగటు 45 కిలోల బరువు ఉండి, 12.5 గ్రా. హిమోగ్లోబిన్ కంటే ఎక్కువ ఉన్న వారెవరైనా రక్తదానం చేయవచ్చని వైద్య నిపుణులు వెల్లడిస్తున్నారు. హెచ్‌ఐవీ, సిఫిలిస్, హెపటైటిస్-బీ, సీ, మలేరియా, క్యాన్సర్, హైబీపీ, క్షయ, మూర్ఛ, కరోనా పాజిటివ్ ఉన్న వారు రక్తదానం చేయకూడదు. పురుషులు ప్రతీ మూడు నెలలకు, మహిళలు ప్రతీ నాలుగు నెలలకు ఒకసారి రక్తదానం చేయొచ్చు.

అపోహలు వద్దు..



యువత రక్తదానంపై అపోహలు వీడాలి. ఆరోగ్యవంతులైన వారు ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చు. రక్తదానం చేయడం వల్ల ఎలాంటి ఇబ్బందులు ఉండవు. రక్తదానం చేసేందుకు యువత ముందుకు రావాలి.

– డాక్టరు బి.లక్ష్మణరావు, సూపరింటెండెంట్, ఏరియా వైద్యశాల, సత్తెనపల్లి

గత నాలుగేళ్లుగా రక్తదానం చేస్తున్నా



నేను గత నాలుగు సంవత్సరాలుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని జరిగే రక్తదాన శిబిరంలో రక్తదానం చేస్తున్నాను. నాతో పాటు కొంత మందిని కూడా రక్తదానానికి ప్రోత్సహిస్తున్నాను. తద్వారా ఆపదలో ఉన్నవారిని ప్రాణాపాయం నుంచి ముప్పు తప్పించేందుకు నా వంతు సాయం అందించినందుకు ఎంతో సంతోషంగా ఉంది.

–కొణతం స్వాతి, కోఆప్షన్ మెంబర్, సత్తెనపల్లి

వైభవంగా ముత్యాలమ్మ తల్లి ఆలయ ప్రతిష్ఠ

దుర్గి: మండల పరిధిలోని మంగాపురం తండాలో సోమవారం ముత్యాలమ్మ తల్లి ఆలయ ప్రతిష్ఠ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఉదయం గణపతి పూజ, హోమాలు నిర్వహించారు. అనంతరం ప్రధాన అర్చకులు రావిపాటి కుసుమహరినాథశర్మ, వెల్లటూరి విజయకుమార్ ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా అమ్మవారి ప్రతిష్ఠా కార్యక్రమాన్ని భక్తజన సందోహం మధ్య నిర్వహించారు. ఉదయం 11 గంటల నుంచి మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు తోటకూర నాగేశ్వరరావు, మాదాసు వాసు, ఆలేటి వెంకటేశ్వర్లు, భోజియా నాయక్, ఎంపీటీసీ బొంత కృష్ణ, గెలమయ్య, పెద్దిరాజు, మల్లయ్య, హరిలాల్ నాయక్, నగేష్ పలువురు భక్తులు పాల్గొన్నారు.

పేదలకు మెరుగైన వైద్యమే లక్ష్యంగా..

- ఆరోగ్యశ్రీ పరిమితి రూ.25 లక్షలకు పెంపు
- ఆరోగ్యశ్రీ కార్యక్రమంపై వీడియో కాన్ఫరెన్స్



వీడియోకాన్ఫరెన్సులో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు

కోసూరు: డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కార్యక్రమం మరింత మెరుగులు దిద్ది పేదవారికి కార్పొరేట్ వైద్యం అందించే లక్ష్యంగా సోమవారం సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మండల వైద్యాధికారులు, రెవెన్యూ, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. క్రోసూరు తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన వీడియోకాన్ఫరెన్సు గురించి ఎంపీడీవో బి.మహేష్‌బాబు వివరిస్తూ సీఎం జగన్ ప్రతి పేదవాడికి మెరుగైన వైద్యం అందించటమే తమ లక్ష్యం అని పేర్కొన్నారు. వైద్యం కోసం పేదవాడు అప్పుల పాలు కాకూడదని స్కీం పరిమితిని రూ.25 లక్షలకు పెంచినట్లు తెలిపారన్నారు. ఆరోగ్య కార్యకర్తలు, సీహెచ్‌వోలు, ఆశా కార్యకర్తలు మహిళా పోలీసులు ప్రతి ఇంటికి వెళ్లి ఆరోగ్యశ్రీ కార్డులు అందించాలని సూచించారు. ఆరోగ్యశ్రీ సేవలు గురించి తెలియని వారు ఎవ్వరు ఉండకూడదు అని పేర్కొన్నారని తెలిపారు. ప్రతి ఇంట్లో ఆరోగ్యశ్రీ, దిశ యాప్‌లు డౌన్లోడ్ చేయించాలన్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ పి.శివరామయ్య, వైద్యాధికారులు డాక్టర్ బాల అంకమ్మబాయి, డాక్టర్ మహమ్మద్ షాద్, ఆరోగ్య విస్తరణాధికారి శిఖా శాంసన్, సూపర్‌వైజర్లు శివుడు, అమర జ్యోతి, మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు పెరిమాళ్లపల్లి కోటయ్య, ఏఎంసీ వైస్ చైర్మన్ గార్లపాటి దాసు, పాల్గొన్నారు .

క్రీస్తుమార్గాన్ని అనుసరించండి



మాచాయపాలెంలో సెమీ క్రిస్మస్ వేడుకలలో ఎంపీపీ పద్మావెంకటేశ్వరరెడ్డి

బెల్లంకొండ: లోకానికి శాంతి, ప్రేమ మార్గాలను ప్రబోధించిన ఏసుక్రీస్తు మార్గాన్ని ప్రతీ ఒక్కరూ అనుసరించాలని ఎంపీపీ చెన్నపరెడ్డి పద్మా వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. మండలంలోని మాచాయపాలెం గ్రామంలో క్రీస్తు సంఘ పెద్దల ఆధ్వర్యంలో సోమవారం రాత్రి సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాటి వారిని ప్రేమించి, ఆదరించినప్పుడే సమాజ శ్రేయస్సు సాధ్యమవుతుందని తెలిపారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు, చిన్నారులతో పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. సంఘ పెద్దలు, సభ్యులతో కలసి ఎంపీపీ కేక్ చేసి, శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ రామన బోయిన లక్ష్మీ నారాయణ, పార్టీ నాయకులు చింతారెడ్డి సాయిరెడ్డి, బద్దూరి బ్రహ్మారెడ్డి, భూపాల్‌రెడ్డి, శ్రీనివాసరాజు, సంఘ పెద్దలు జుజ్జూరపు నాగేశ్వరరావు, వెంకట్రావు, ఏసోబు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

వైభవంగా అయ్యప్పస్వామి పడిపూజ



ప్రత్యేక అలంకరణలో మండపం



పడిపూజకు హాజరైన మాలధారులు, భక్తులు

పెదకూరపాడు: మండలంలోని 75 త్యాళ్లూరు గ్రామంలో అయ్యప్పస్వామి పడిపూజ సోమవారం రాత్రి భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గణపతి, సుబ్రహ్మణ్యస్వామి, అయ్యప్పస్వామి, హరిహరులకు ఐదు మండపాలను ప్రత్యేకంగా అలంకరణ చేసి, 18 కలశాలతో మహా పడిపూజ చేశారు. పంచలోహ అమృతాభిషేకానికి తొమ్మిది రకాల ద్రవ్యాలతో అభిషేకం చేశారు. దప్పు శ్రీను భజన బృందం ఆలపించిన భక్తి గీతాలు అలరించాయి. నాగరాజు గురుస్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాలధారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అయ్యప్ప శరణఘోషతో ప్రాంగణం మారుమోగింది. గ్రామ మాజీ సర్పంచ్, వైఎస్సార్‌సీపీ నాయకులు చిర్రా శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో స్వాములకు, భక్తులకు భిక్ష, తీర్థప్రసాదం అందజేశారు.

పంటనష్టం జాబితాపై అభ్యంతరాల స్వీకరణ



నకరికల్లు: మండలంలో మిచాంగ్ తుఫాన ప్రభావంతో 33 శాతానికిపైగా నష్టపోయిన రైతులను గుర్తించి నివేదిక సిద్ధం చేస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి కె.దేవదాసు సోమవారం తెలిపారు. ఈనెల 11వ తేదీ నుంచి 18వ తేదీ వరకు పలుగ్రామాల్లో పర్యటించిన ఎన్యూమరేషన్ బృందాలు పంటక్షేత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి 33 శాతంపైగా నష్టపోయిన పంటల వివరాలు గుర్తించినట్లు తెలిపారు. వరి-230 హెక్టార్లు, మొక్కజొన్న-69 హెక్టార్లు, మినుము-46 హెక్టార్లు, కంది-112 హెక్టార్లు, శనగ-749 హెక్టార్లలో పంట నష్టం వాటిల్లినట్లు గుర్తించామన్నారు. శనగపంట వేసిన రైతులకు 80శాతం రాయితీపై జేజీ-11 రకం విత్తనాలను పంపిణీ చేస్తామన్నారు. పంటనష్టం వివరాలపై సోషల్ ఆడిట్ కోసం ఈనెల 18 నుంచి 22వ తేదీ వరకు సచివాలయాలు, ఆర్బీకేల్లో ప్రచురిస్తామన్నారు. వీటిపై అభ్యంతరాలను ఆయా గ్రామాల్లోని ఎన్యూమరేషన్ బృందాలకు తెలియజేయాలని రైతులకు సూచించారు.

మాల మహానాడు ప్రధాన కార్యదర్శిగా కమల్‌కుమార్



నియామక పత్రం అందుకుంటున్న కమల్‌కుమార్

సత్తెనపల్లి: మాల మహానాడు సత్తెనపల్లి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా సత్తెనపల్లి మండలం రెంటపాళ్ల గ్రామానికి చెందిన జడ కమల్ కుమార్‌ని నియమించారు. ఈ మేరకు మాల మహానాడు సత్తెనపల్లి నియోజకవర్గ అధ్యక్షుడు గుంటూరు ఆశీర్వాదం అధ్యక్షతన సోమవారం నిర్వహించిన సమావేశంలో జాతీయ అధ్యక్షుడు గోళ్ళ అరుణ్‌కుమార్, రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షుడు డా.గోదా జాన్‌పాల్ చేతుల మీదుగా జడ కమల్ కుమార్ నియామక పత్రాన్ని అందుకున్నారు. గోళ్ళ అరుణ్‌కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్న ఆయా గ్రామాలలో మాలల అభివృద్ధికి వారి ఐక్యతకు కృషి చేస్తూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ ఆలోచన విధానంతో పని చేయాలన్నారు. నూతన నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి జడ కమల్‌కుమార్ మాట్లాడుతూ నాకిచ్చిన ఈ బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తూ మాలలను ఏకతాటిపై నడిపించేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షుడు దారా హేమప్రసాద్, పల్నాడు జిల్లా సోషల్ మీడియా ఇన్‌చార్జ్ గోదా బాల, పట్టణ అధ్యక్షుడు కూచిపూడి జాన్ బాబు, నియోజకవర్గ ఉద్యోగ సంఘాల అధ్యక్షుడు మాలే మరియదాసు, నియోజకవర్గ వర్కింగ్ అధ్యక్షుడు మాలే కిరణ్, ఉద్యోగ సంఘాల సెక్రటరీ బిళ్ళ మేరీలు, ముప్పాళ్ళ మండల అధ్యక్షుడు చావా చంద్ర, ఎర్రజొన్నల మరియదాసు, ఏకుల రాజశేఖర్, మాతంగి సుధాకర్, జర్రిపోతుల ఇస్మాయిల్, జొన్నలగడ్డ వెంకట్రావు ఉన్నారు.

ఆరోగ్యశ్రీతో ఆరోగ్య భద్రత



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు

దాచేపల్లి : వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం ప్రతి మనిషి భద్రతకు భరోసాగా నిలుస్తుందని ఎంపీపీ కటకం జయశ్రీ అన్నారు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా స్మార్ట్‌కార్డుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సోమవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. అనంతరం ఎంపీపీ జయశ్రీ మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా రూ.25 లక్షల వరకు ఉచితంగా వైద్య సేవలు పొందే అవకాశం ప్రభుత్వం కల్పించిందని, ప్రజల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుందని చెప్పారు. జెడ్పీటీసీ మూలగొండ్ల ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ.. దివంగత మహానేత వైఎస్సార్ ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ పథకం దేశానికే ఆదర్శంగా నిలిచిందని, ఆయన తనయుడు సీఎం జగన్‌మోహన్ రెడ్డి ఆరోగ్యశ్రీ పథకాన్ని మరింతగా బలోపేతం చేసి పేదల ఆరోగ్యం కాపాడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శోభారాణి, ఏపీఎం నాయక్, సర్పంచ్ కూసం నాగిరెడ్డి, ఎంపీటీసీ ఆకూరి వీరారెడ్డి, నాయకులు ముత్యం చెన్నారెడ్డి, బలాపురం నరసింహారావు పాల్గొన్నారు.

మీ ఓటుతో పేదల రాజ్యం రావాలి



సమావేశంలో మంత్రి అంబటి రాంబాబును సత్కరిస్తున్న పులిచింతల నిర్వాసితులు

రాజుపాలెం: వచ్చే ఎన్నికల్లో పేదల రాజ్యం కోసం ఓటు వేయాలని, పెత్తందార్ల రాజ్యాన్ని తరిమికొట్టాలని రాష్ట్ర జల వనరుల శాఖామాత్యులు అంబటి రాంబాబు పిలుపునిచ్చారు. మండలంలోని పులిచింతల నిర్వాసిత కేంద్రంలో పులిచింతల నిర్వాసితుల ఇళ్లకు ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసేందుకు జీవో విడుదలైన సందర్భంగా రాష్ట్ర మంత్రి అంబటి రాంబాబుకు అభినందన సభను సోమవారం నిర్వహించారు. ఈ సభకు మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ మర్రి సుబ్బారెడ్డి అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి అంబటి మాట్లాడుతూ పుట్టి పెరిగిన ఊళ్లను విడిచిపెట్టి రావాలంటే ఎవ్వరికైనా బాధగానే ఉంటుందని, అది నాకు తెలుసని అన్నారు. ఆనాడు దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి జలయజ్ఞంలో భాగంగా డెల్టాకు నీళ్లు ఇచ్చేందుకు పులిచింతల ప్రాజెక్టును నిర్మించారని, దీంతో నిర్వాసితులైన మీరు ఇళ్లు విడిచిపెట్టి రావాల్సి వచ్చిందని అన్నారు. గతంలో ఇళ్లపై ఇచ్చిన పొజిషన్ సర్టిఫికెట్లకుగాను ఇళ్లపై పూర్తి హక్కులు వచ్చే విధంగా ఉచితంగా రిజిస్ట్రేషన్లు చేయించి దస్తావేజులను మీచేతికి అందిస్తానని హామీ ఇచ్చారు. ఇంకా అపరిష్కృతంగా ఉన్న సమస్యలను రెండు నెలల్లో పూర్తి చేస్తానని తెలిపారు. గత ప్రభుత్వానికి, ఇప్పటి జగనన్న ప్రభుత్వానికి బేరీజు వేసుకుని ఓటు వేయాలని కోరారు. ఇచ్చిన మాట నిలబెట్టుకునే వ్యక్తి జగనన్నేనని గర్వంగా చెప్పారు. మాజీ ఎమ్మెల్యే యర్రం వెంకటేశ్వరరెడ్డి, లాయర్ పక్కాల సూరబాబులు మాట్లాడుతూ ఉచితంగా రిజిస్ట్రేషన్‌లు చేసేందుకు జీవో తెచ్చిన మంత్రి అంబటిని అభినందించారు. మరలా అంబటి రాంబాబును అత్యధిక మెజార్టీతో గెలిపించి జగన్‌ను సీఎంను చేసుకోవాలని కోరారు. అనంతరం రెడ్డిగూడెం, రాజుపాలెం, చౌటపాపాయపాలెంకు చెందిన పులిచింతల నిర్వాసితులు మంత్రి అంబటి రాంబాబును దుశ్శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ తేలుకుట్ల రాజేశ్వరిచంద్రమౌళి, సర్పంచ్ పాశం మహాలక్ష్మమ్మ శ్రీనివాసరెడ్డి, మాజీ సర్పంచ్‌లు ఒట్టే శివారెడ్డి, సాతులూరి రామాంజనేయులు, జీడీసీఎంసీ డైరెక్టర్ పాలవాయి ఆదినారాయణ, సర్పంచ్ సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, అచ్యుత శివప్రసాద్, మాజీ ఎంపీపీ వేల్పుల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

రౌడీషీటర్లకు కౌన్సెలింగ్

రెంటచింతల: మండలంలోని వివిధ గ్రామాలలో రౌడీషీట్ ఉన్న ప్రతి ఒక్కరూ తమ నేర ప్రవర్తనను మార్చుకుని జీవించాలని ఎస్ఐ సామెల్ రాజీవ్‌కుమార్ అన్నారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కట్టెకోట పుల్లారావు ఎదుట మండలంలోని రెంటాల, మిట్టగుడిపాడు, పశర్లపాడు, మంచికల్లు, జెట్టిపాలెం గ్రామాలకు చెందిన 35 మంది రౌడీషీటర్స్‌ను హాజరుపరిచి కౌన్సెలింగ్ ఇచ్చి మాట్లాడారు. త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని జిల్లా పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వివిధ గ్రామాలలోని రౌడీషీటర్లను దశలవారీగా పిలిపించి కౌన్సెలింగ్ ఇస్తున్నట్లు తెలిపారు. మండలంలో 11 గ్రామాలకు సంబంధించి మొత్తం 85 మంది రౌడీషీటర్లు ఉండగా ఇప్పటి వరకు తహసీల్దార్ ఎదుట 68 మందిని బైండోవర్ చేశామని మరో 17 మందికి కూడా త్వరలో కౌన్సెలింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. గ్రామాలలో ప్రజలను ఇబ్బంది పెట్టినా.. భయ పెట్టినా..ఒత్తిడి చేసినా అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రశాంతంగా ఉన్న గ్రామాలలో గొడవలు పెట్టుకుని శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

తప్పులు లేని ఓటర్ జాబితాను సిద్ధం చేయాలి



పిడుగురాళ్ల: తప్పులు, తడకలు లేకుండా ఓటర్ జాబితాను త్వరలో సిద్ధం చేయాలని తహసీల్దార్ కేఎస్ చక్రవర్తి సూచించారు. పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం బీఎల్‌వోలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ బీఎల్‌వోలందరు ఓటర్ లిస్ట్‌లోని ప్రతి ఒక్కటి క్షుణ్ణంగా పరిశీలించి నమోదు చేయాలన్నారు. అలాగే మార్పులు, చేర్పులు, ఒకే వ్యక్తికి రెండు, మూడు చోట్ల ఓటు ఉన్నట్లు గుర్తిస్తే ఒక చోట ఉండేలా చూడాలని సూచించారు. బీఎల్‌వోల వద్ద ఉన్న లిస్ట్‌ను ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు పొందుపరచాలని అన్నారు. 2024 జనవరి 1 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారు ఆన్‌లైన్‌లో నూతన ఓటును నమోదు చేసుకోవచ్చునని తహసీల్దార్ తెలిపారు. ఈ నెల 9వ తేదీ లోపు నమోదు చేసుకున్న ఓటర్ జాబితాను ప్రస్తుతం స్క్రూటీ నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ధనలక్ష్మి, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ నరసరావుపేట బ్రాంచి వారి సూచనలు పొంది యిందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా (లేటు) కొమ్మనబోయిన పెద్దకోటేశ్వరరావు భర్త్ పెద మసలయ్య గారి కుమారుడు కోటేశ్వరరావు గారి ఆస్తిని తనఖాగా పెట్టుకొని ఋణము పొందుటకు సంప్రదించినారు. కావున ఈ దిగువ షెడ్యూలు ఆస్తికి సంబంధించి ఎవరికైనా అభ్యంతరములు క్లెయిములు ఉన్నచో 7రోజుల లోపు తెలియజేయవలయును. ఎట్టిఅభ్యంతరములు క్లెయిములు రానిచో మా క్లయింటు సదరు తొలుమూరి అంకమ్మ గారికి ఋణము మంజూరు చేయుదురు.

షెడ్యూలు- 1వ ఐటము: నరసరావుపేట రి.డి. డీటో. సబ్. డిస్ట్రిక్ట్ యిలాకా నరసరావుపేట (మం) జొన్నలగడ్డ గ్రామ పంచాయితీకి చెందిన ఆ గ్రామం తాలూకా ఆస్తి. జొన్నలగడ్డ గ్రామ డి.నెం.126/ సి రు యం.2-88 ట్లు మింజుమలె యం.0-94 ట్లు భూమిని శ్రీసాయి విఘ్నేశ్వర ఎస్టేట్స్ పేరుతో ప్లాట్స్‌గా విభజించుటలో ఏర్పడిన ప్లాటులోని ప్లాటు నెం.12 రు గా గల సీటు కెటిల్ పరిచిన ఖాళీ స్థలమునకు హద్దులు. తూర్పు: కొమ్మనబోయిన శ్రీనివాసరావు గారి హద్దు ఆ.28లు. దక్షిణం: ప్లాటు నెం.11 రు హద్దు అ.66లు. పడమర: అ.20లు వెడల్పు గల రోడ్డు హద్దు అ.28లు. ఉత్తరం: ఈ దిగువ ప్లాటు నెం.13 రు హద్దు అ.66, అం.5లు. ఈ నాలుగు హద్దుల మధ్యగల చ.గ. 212.888 లకు సరియగు 177.95 చ.మీటర్ల ఖాళీ స్థలము కలదు.

2వ ఐటము: జొన్నలగడ్డ గ్రామ డి.నెం.126/సి రు యం.2-88 ట్లు మింజుమలె యం.0-94ట్లు భూమిని శ్రీసాయి విఘ్నేశ్వర ఎస్టేట్ అను పేరుతో ప్లాట్స్‌గా విభజించుటలో ఏర్పడిన ప్లాటులోని ప్లాటు నెం. 13రు గా గల సీటు కెటిల్ పరిచిన ఖాళీ స్థలమునకు హద్దులు. తూర్పు: కొమ్మనబోయిన శ్రీనివాసరావు గారి హద్దు అ. 28, అం.9లు, దక్షిణం:పై ప్లాటు నెం.12 రు హద్దు అ.66, అం5లు, పడమర: అ.20లు వెడల్పుగల రోడ్డు హద్దు అ28, అం.9లు. ఉత్తరం: ప్లాటు నెం.14 రు హద్దు అ.66, అం.10లు. ఈ నాలుగు హద్దుల మధ్యన గల చ.గ. 211-690లకు సరియగు 176-97 చ.మీటర్ల ఖాళీ స్థలమున్నూ అందలి సమస్త హక్కు సమేతమున్నూ సీకు కెటిల్ పరిచి స్వాధీన పర్చునదైనది.

దీనికి సంబంధించిన డాక్యుమెంట్ నెం. 175/ 2019 S.R.O నరసరావుపేట.

లంకా విజయ్‌కుమార్, లంకా వంశీకృష్ణ, న్యాయవాదులు, 2వలైను, రవీంద్రనగర్, గుంటూరు. 9030595227, 9848052914

బహిరంగ ప్రకటన

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ నరసరావుపేట బ్రాంచి వారి సూచనలు పొంది యిందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా (లేటు) కొమ్మనబోయిన పెద్దకోటేశ్వరరావు భర్త్ పెద మసలయ్య గారి కుమారుడు కోటేశ్వరరావు గారి ఆస్తిని తనఖాగా పెట్టుకొని ఋణము పొందుటకు సంప్రదించినారు. కావున ఈ దిగువ షెడ్యూలు ఆస్తికి సంబంధించి ఎవరికైనా అభ్యంతరములు క్లెయిములు ఉన్నచో 7రోజుల లోపు తెలియజేయవలయును. ఎట్టిఅభ్యంతరములు క్లెయిములు రానిచో మా క్లయింటు సదరు తొలుమూరి అంకమ్మ గారికి ఋణము మంజూరు చేయుదురు.

షెడ్యూలు- 1వ ఐటము: నరసరావుపేట రి.డి. డీటో. సబ్. డిస్ట్రిక్ట్ యిలాకా నరసరావుపేట (మం) జొన్నలగడ్డ గ్రామ పంచాయితీకి చెందిన ఆ గ్రామం తాలూకా ఆస్తి. జొన్నలగడ్డ గ్రామ డి.నెం. 126/ సి రు యం.2-88 ట్లు మింజుమలె యం.0-94 ట్లు భూమిని శ్రీసాయి విఘ్నేశ్వర ఎస్టేట్స్ ప్లాట్స్ అనుపేరుతో ప్లాట్స్‌గా విభజించుటలో ఏర్పడిన ప్లాటులోని ప్లాటు నెం10 రు గా గల సీటు కెటిల్ పరిచిన ఖాళీ స్థలమునకు హద్దులు. తూర్పు: కొమ్మనబోయిన శ్రీనివాసరావు గారి హద్దు అ 34, అం.9లు, దక్షిణం: నరసరావుపేట టు గుంటూరు రోడ్డు హద్దు అ.65, అం.2లు, పడమర: అ.20లు వెడల్పు గల రోడ్డు హద్దు అ.34, అం.9లు, ఉత్తరం: ఈ దిగువ ప్లాటు నెం.11 రు హద్దు అ.65, అం.7లు. ఈ నాలుగు హద్దుల మధ్యగల చ.గ. 251-157 లకు సరియగు 209-98 చ.మీటర్ల ఖాళీ స్థలము కలదు.

2వ ఐటము: జొన్నలగడ్డ గ్రామ డి.నెం.126/సి రు యం.2-88 ట్లు మింజుమలె యం.0-94ట్లు భూమిని శ్రీసాయి విఘ్నేశ్వర ఎస్టేట్ అను పేరుతో ప్లాట్స్‌గా విభజించుటలో ఏర్పడిన ప్లాటులోని ప్లాటు నెం. 11రు గా గల సీటు కెటిల్ పరిచిన ఖాళీ స్థలమునకు హద్దులు. తూర్పు: కొమ్మనబోయిన శ్రీనివాసరావు గారి హద్దు అ. 29, అం.6లు, దక్షిణంపై ప్లాటు నెం.10 రు హద్దు అ.65, అం7లు, పడమర: అ.20లు వెడల్పుగల రోడ్డు హద్దు అ29, అం.6లు, ఉత్తరం: ప్లాటు నెం.12 రు హద్దు అ.66లు. ఈ నాలుగు హద్దుల మధ్యన గల చ.గ. 215-278 లకు సరియగు 179-97 చ.మీటర్ల ఖాళీ స్థలమున్నూ వెరశి రెండు ఐటంల తాలూకు చ.గ. 466-435 లకు సరియగు 389-94 మీటర్ల ఖాళీ స్థలమున్నూ అందలి సమస్త హక్కులు సమేత మున్నూ సీకు కెటిల్ పరిచి స్వాధీన పర్చునదైనది. దీనికి సంబంధించిన డాక్యుమెంట్ నెం. 174/ 2019 S.R.O నరసరావుపేట.

లంకా విజయ్‌కుమార్, లంకా వంశీకృష్ణ, న్యాయవాదులు, 2వలైను, రవీంద్రనగర్, గుంటూరు. 9030595227, 9848052914

బహిరంగ ప్రకటన

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ నరసరావుపేట బ్రాంచి వారి సూచనలు పొంది యిందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా తొలుమూరి అంకమ్మరావు గారి భార్య కొమ్మనబోయిన కోటేశ్వరరావు గారి కుమార్తె అంకమ్మ [illegible] గారి ఆస్తిని తనఖాగా పెట్టుకొని ఋణము పొందుటకు సంప్రదించినారు. కావున ఈ దిగువ షెడ్యూలు ఆస్తికి సంబంధించి ఎవరికైనా అభ్యంతరములు క్లెయిములు ఉన్నచో 7రోజుల లోపు తెలియజేయవలయును. ఎట్టిఅభ్యంతరములు క్లెయిములు రానిచో మా క్లయింటు సదరు తొలుమూరి అంకమ్మరావు గారికి ఋణము మంజూరు చేయుదురు.

షెడ్యూలు: నరసరావుపేట రి.డి. డీటో సబ్. యిలాకా నరసరావుపేట మండలం, జొన్నలగడ్డ గ్రామ పంచాయితీకి చెందిన ఆ గ్రామం తాలూకు ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి.

1 ఐటమ్: జొన్నలగడ్డ గ్రామ డి.నెం. 126/ సి రు యం.2-88 ట్లు మింజుమలె యం.0-94 ట్లు భూమిని శ్రీసాయి విఘ్నేశ్వర ఎస్టేట్స్ ప్లాట్స్ అనుపేరుతో ప్లాట్స్‌గా విభజించుటలో ఏర్పడిన ప్లాటులోని ప్లాటు నెం6 రు గా గల సీటు కెటిల్ పరిచిన ఖాళీ స్థలమునకు హద్దులు. తూర్పు: అ20లు వెడల్పు రోడ్డు హద్దు అ28, అం.9లు, దక్షిణం: ఈ దిగువ ప్లాటు నెం.7రు హద్దు అ.66, అం.5లు, పడమర: ఫణిదం సాంబయ్య గారి భూమి హద్దు అ.28, అం.9లు, ఉత్తరం: ప్లాటు నెం. 5రు హద్దు అ.66. అం.10లు.ఈ నాలుగు హద్దుల మధ్య గల చ.గ.212-886లకు సరియగు 177-95 చ.మీటర్ల ఖాళీ స్థలమున్నూ అందలి సమస్త హక్కుల సమేతమున్నూ

2 ఐటమ్: జొన్నలగడ్డ గ్రామ డి.నెం.126/సి రు యం.2-88 ట్లు మింజుమలె యం.0-94 ట్లు భూమిని శ్రీసాయి విఘ్నేశ్వర ఎస్టేట్ అను పేరుతో ప్లాట్స్‌గా విభజించుటలో ఏర్పడిన ప్లాటులోని ప్లాటు నెం.7రు గా గల సీటు కెటిల్ పరిచిన ఖాళీ స్థలమునకు హద్దులు. తూర్పు: అ20ల వెడల్పు గల రోడ్డు హద్దు అ.28లు, దక్షిణం: ఈ దిగువ ప్లాటు నెం.8రు హద్దు అ66లు, పడమర: ఫణిదం సాంబయ్య గారి భూమి హద్దు అ29లు, ఉత్తరం: పై ప్లాటు నెం.6రు హద్దు అ.66, అం5లు.ఈ నాలుగు హద్దుల మధ్య గల చ.గ. 212-886లకు సరియగు 177-97 చ.మీటర్ల ఖాళీ స్థలమున్నూ అందలి సమస్త హక్కుల సమేతమున్నూ

3వ ఐటమ్: జొన్నలగడ్డ గ్రామ డి.నెం.126/సి రు యం.2-88 ట్లు మింజుమలె యం.0-94 ట్లు భూమిని శ్రీసాయి విఘ్నేశ్వర ఎస్టేట్ అను పేరుతో ప్లాట్స్‌గా విభజించుటలో ఏర్పడిన ప్లాటులోని ప్లాటు నెం.8రు గా గల సీటు కెటిల్ పరిచిన ఖాళీ స్థలమునకు హద్దులు, తూర్పు: అ20ల వెడల్పు గల రోడ్డు హద్దు అ29, అం6లు, దక్షిణం: ఈ దిగువ ప్లాటు నెం.9రు హద్దు అ.65, అం7లు, పడమర: ఫణిదం సాంబయ్య గారి భూమి హద్దు అ29, అం.6లు, ఉత్తరం: పై ప్లాటు నెం7రు హద్దు అ.66లు. ఈ నాలుగు హద్దుల మధ్య గల చ.మీ 215-278లకు సరియగు 179-97 చ.మీటర్ల ఖాళీ స్థలమున్నూ అందలి సమస్త హక్కుల సమేతమున్నూ

4వ ఐటమ్: జొన్నలగడ్డ గ్రామ డి.నెం.126/సి రు యం.2-88 ట్లు మింజుమలె యం.0-94 ట్లు భూమిని శ్రీసాయి విఘ్నేశ్వర ఎస్టేట్ అను పేరుతో ప్లాట్స్‌గా విభజించుటలో ఏర్పడిన ప్లాటులోని ప్లాటు నెం.9రు గా గల సీటు కెటిల్ పరిచిన ఖాళీ స్థలమునకు హద్దులు, తూర్పు: అ20ల వెడల్పు గల రోడ్డు హద్దు అ.34, అం10లు, దక్షిణం: రోడ్డు హద్దు అ.65, అం.10లు, పడమర: ఫణిదం సాంబయ్య గారి భూమి హద్దు అ34, అం.11లు, ఉత్తరం: పై ప్లాటు నెం8రు హద్దు అ.65. అం.7లు. ఈ నాలుగు హద్దుల మధ్య గల చ.మీ 252-358లకు సరియగు 210-97 చ.మీటర్ల ఖాళీ స్థలమున్నూ వెరశి పై నాలుగు ఐటంల తాలూకు చ.గ.898-408లకు సరియగు 746-885 చ.మీటర్ల ఖాళీ స్థలమున్నూ కలదు. దీనికి సంబంధించిన డాక్యుమెంట్ నెం.6291/ 2019 S.R.O నరసరావుపేట.

లంకా విజయ్‌కుమార్, లంకా వంశీకృష్ణ, న్యాయవాదులు, 2వలైను, రవీంద్రనగర్, గుంటూరు. 9030595227, 9848052914